తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
17 సెప్టెంబర్ 2025
పేజీలు : 10

# యూరియా కోసం
# రైతుల రాస్తారోకో

### 6 రోజులు అయినా టోకెన్లు లభించకపోవడంతో ఆగ్రహం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో గత కొద్ది నెలలుగా యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్న జిల్లా రైతాంగం మంగళవారం ఆగ్రహం కట్టలు తెంచుకుం చుకిని రోడ్డెక్కారు. ఆరు రోజులు అయినా టోకెన్లు లభించకపోవడంతో విసిగి వేసారిన రైతన్నలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాను అష్టదిగ్బంధనం చేసి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. వారం క్రితం ఒక్క టోకెన్ సంపాదించిన రైతులు కొందరైతే, అసలే టోకెన్లు దొరకక ఆగమాగం అయిన రైతులు ఉదయం అంబేద్కర్ చౌరస్తా ను అష్టదిగ్బంధనం చేసి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. నారాయణపేట జిల్లాలో గత కొంత రోజులుగా యూరియా కోసం నానా అగచాట్లు పడుతున్న రైతులకు సరైన సమయంలో సరిపడా యూరియా కోసం టోకెన్లు ఇవ్వకపోవడంతో పరిపరి విధాలుగా పలు మార్లు రైతులు క్షోభ పడ్డారు.అట్టి రైతులకు ఈనెల 10వ తేదీ నాడు వర్షంలో సైతం తడుస్తూ క్యూ లైన్‌లో నిలబడ్డప్పటికీ టోకెన్లు లభించక నానాయాతనపడ్డ రైతులు ఆరు రోజులుగా అధికారుల చుట్టూ తిరిగి నప్పటికీ ఫలితం లేకపోవడంతో అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకోకు పూనుకున్నారు. రైతులకు యూరియా అందించని అసమర్థ ప్రభుత్వాలు గద్దె దిగాలంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు.


కేంద్ర ప్రభుత్వం లో ఉన్న నరేంద్ర మోడీ పాలలను ఎండగడుతూ అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూ స్థానిక ఎమ్మెల్యే విఫలమైందనీ కలెక్టర్ ఫెయిల్యూర్ అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడే నాయకులే కరువయ్యారని వైట్ కలర్ లీడర్లకు మాత్రం దొడ్డి దారిన బస్తాలకు బస్తాలు ఇచ్చి పంపించారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ధర్నా కార్యక్రమంలో వల్లంపల్లి,అప్పక్ పల్లి, జాజా పుర్, బోయిన్ పల్లి, అప్పిరెడ్డిపల్లి గ్రామ రైతు లు తమ గోడును వెల్లబుచ్చారు. తక్షణమే ఆ యా గ్రామ పంచాయతీ రైతు వేదికల ద్వారా ఆ గ్రామాల రైతులకు టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

### జోరుగా.. వర్షాలు
# ఆందోళనలో అన్నదాతలు

### కల్వర్టులు, వాగుల్లో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద





**న్యాల్ కల్, సెప్టెంబర్ 16, (జనం సాక్షి) :** నెల రోజులకు పైగా జోరుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రూ. లక్షలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంటలు కళ్ళముందే వరద ఉధృతితో కొట్టుకు పోవడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. జూలై మాసం చివరి వారం నుండి ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో తరచుగా.. కురుస్తున్న అతి భారీ వర్షాలు, మోస్తారు వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మంగళవారం రాత్రి 10 గంటల నుండి తెల్లవారు జాము వరకు రెండు సెంటీ మీటర్ల వర్షం కురిసింది. మంగళ వారం మధ్యాహ్నం 45 నిమిషాల వ్యవధిలో ఏకధాటిగా 1.7 సెం. మీ. వర్షం కురిసింది. కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని నారింజ ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు చేరడంతో దిగువ ప్రాంతానికి తరలి వెళుతుంది. రేజింతల్ - ఎల్గోయి మామిడిగి వాగు, చాల్కి - చీకూర్తి చౌట వాగు, చీకూర్తి - హుస్సేన్ నగర్, తదితర వాగుల్లో వరద ఉధృతి కొనసాగుతోంది. రేజింతల్ - ఎల్గోయి రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతిని గుర్తించిన స్థానిక పోలీసులు, స్థానికులు గస్తీ నిర్వహించారు.

# నేరాలపై కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, పాల్గొని పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి కేసును పారదర్శకంగా, లోతైన విచారణతో ముందుకు తీసుకెళ్లాలని, తద్వారా నిందితులకు శిక్షలు పడే శాతం పెరగాలని ఆదేశించారు. గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, యుఐ కేసులు, ఎస్సి, ఎస్టి పిఓ ఎస్ఏ, అన్ని కేసులను విపులంగా సమీక్షించి, వాటి పరిష్కారం కోసం తగిన మార్గదర్శకాలు ఇచ్చారు. కాంటెస్టెడ్ కేసుల్లో సాక్షులను పకడ్బందీగా బ్రీఫ్ చేయాలని, బాధితులకు కేసుల పురోగతిని తెలియజేయాలని సూచించారు. శిక్షల శాతం మరింత పెరగాలని పేర్కొన్నారు. మహిళలపై నేరాలు, ముఖ్యంగా పిఓసిఎస్ఓ కేసుల్లో, పోలీసులు మరింత కృషి చేయాలని ఆమె స్పష్టంగా ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వుమెన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రత్నం, సిబ్బంది పాల్గొన్నారు.



# చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష




**ఉర్కొండ సెప్టెంబర్ 16, (జనం సాక్షి)** మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో జరిగిన దొంగతనం జరిగిన కేసులో వ్యక్తికి కల్వకుర్తి జూనియర్ సివిల్ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. స్థానిక ఎస్సై కృష్ణదేవ తెలిపిన ప్రకారం కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన భాషా మోని సైదులు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో చోరీ కేసులో నేరం రుజువు కావడంతో కల్వకుర్తి సివిల్ కోర్టు న్యాయాధికారి కావ్య నిందితుడికి ఏడాది సాధారణ జైలు తో పాటు వేయి రూపాయల జరిమానాను విధించినట్లు స్థానిక ఎస్సై కృష్ణదేవ తెలిపారు.

# శిథిలావస్థలో.. జకినాలపల్లి పంచాయతీ భవనం



**ఉర్కొండ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం గ్రామ పంచాయతీల్లో పాత పంచాయతీ భవనాల స్థానాల్లో అన్ని హంగులతో నూతన భవనాలు ఏర్పాటు చేస్తున్నారు. కానీ నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని పలు గ్రామ పంచాయతీలో కొత్త భవనాలు నిర్మించగా జకినాలపల్లి గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోగా, నూతన భవన నిర్మాణానికి నోచుకోలేదు. నూతన భవనం కొరకు ఇప్పటివరకు ఏ ప్రజా ప్రతినిధి కూడా చొరవ చూపడం లేదు. పంచాయతీ భవనంలో కూడా సరైన వసతులు లేక పంచాయతీ సిబ్బంది నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయితీ భవనంలో వాటర్ ప్లాంట్ ఉండటంతో గతంలో పంచాయితీ సభలు,సమావేశాలు పంచాయతీ భవనం బయటనే నిర్వహించారు.ఒక రూము కార్యదర్శికి కేటాయించగా అది కూడా వర్షా కాలంలో చాలా ఇబ్బందిగా ఉంది. 60 70 సంవత్సరాల క్రితం మించిన భవనాన్ని తాత్కాలిక రిపేర్లు మాత్రమే చేసి గతంలో పనిచేసిన ప్రజా ప్రతినిధులు వదిలేసారు. గ్రామములో ప్రభుత్వ భవనాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో పై కప్పు నుంచి నీరు కురవడంతో పాటు, ఎప్పుడు కూలిపోతుందని భయం భయం తో ఉన్నారు. ఉన్న వస్తువులకు సైతం రక్షణ లేకుండా పోయిందని గ్రామ కార్యదర్శితో పాటు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేసి, ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.



# మండల సమస్యలపై శాంతి యూత ధర్నా

**సమస్యలు పరిష్కరించే వరకు రాజీలేని పోరాటం**

**అఖిల పక్షం నాయకుల స్పష్టీకరణ**

**అమర్ దీక్షిత్, శివరాజ్ పాటిల్, నల్లే నరసప్ప, శంకర్ నాయక్**

**కృష్ణ, సెప్టెంబర్ 16(జనం సాక్షి):**
క్రిష్ణ, మాగనూర్ ఉమ్మ డి మండలంలోని అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు అమర్ కుమార్ దీక్షిత్, బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, బిఆర్ ఎస్ యువ నాయకులు గురుజాల్ శివరాజ్ పాటిల్ మాట్లాడుతు ఉమ్మడి రాష్ట్రంలో అణచివెతకు గురైన క్రిష్ణ మండలం తెలంగాణ సాధించిన తర్వాత కూడా కృష్ణ మండలం ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్న సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని అన్నారు. కర్ణాటక సరిహద్దు సంస్కృతి సంప్రదాయలకు ఇక్కడి ప్రజలు నిలువెత్తు నిదర్శనం అని తెలంగాణకే తలమణికంగా ఉన్న క్రిష్ణ మండలాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని అన్నారు. క్రిష్ణ మండల కేంద్రంలో అస్తవ్యస్తమైన ప్రధాన రహదారితో పాటు కుసుమూర్తి, సుకుర్లింగం పల్లి, ఐనాపూర్ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నాయని వెంటనే రోడ్లు నిర్మించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు. మాగనూర్ మండలంలోని వడ్వాట్ మందిపల్లి రోడ్డు నిర్మిచాలని అన్నారు. మండలం ఏర్పడి 9 సంవత్సరాలు అయినా అధికారిక తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు లేకపోవడం విడ్డురం ఉందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. శితిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం కూల్చి నూతన భవనాలను నిర్మించాలని విద్యార్థులకు అందుబాటులోకీ తీసుకు రావాలని అన్నారు. నత్త నడకన కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్యం సౌకర్యాలు కల్పించాలని,క్రిష్ణ గ్రామంలోనే నది ప్రవహిస్తున్న తీవ్ర తాగు నీటి ఎద్దడి ఉన్నందున నీటి సౌకర్యం కల్పించాలని, శేషాద్రి పవర్ ప్రాజెక్ట్‌కు గత 30 సంవత్సరాల రైతులు క్రితం ఇచ్చిన భూములకు ప్రాజెక్ట్ నిర్మించి ఉపాధి కల్పించాలని, లేని యెడల వారి భూములను వారికి తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కే తిమ్మప్ప, డీకే కిష్టప్ప, శంక్రప్ప ,బి ఆర్ ఎస్ నాయకులు శంకర్ నాయక్, మాజీ సర్పంచులు డీలర్ శివరాజ్, అశోక్ గౌడ,మాజీ కో ఆప్సన్ మెంబర్ ఖదీర్, మహాలింగ, మ్యాకలి భీమ్,బీజేపీ నాయకులు ఆంజనేయ, నర్సిరెడ్డి గౌడ, వడ్ల మారెప్ప, మనివర్ధన్, గౌరీశంకర్, మోహన్ కుమార్,ఉప్పరి అశోక్ గుండెల మహేష్ బిఆర్ ఎస్ నాయకులు జగదీశ్ గౌడ,గుండెల లక్ష్మణ్, చిన్న అశోక్ గౌడ, చిన్నయ్యా గౌడ, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ పోరాటం ప్రపంచానికే ఆదర్శం

**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా వారోత్సవాలు**




**ఉర్కొండ సెప్టెంబర్ 16, (జనం సాక్షి)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి, ప్రజల మధ్య చీలికలు తెస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొడతామని సీపీఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశు రాములు ఊర్కొండ మండల కార్యదర్శి దార దాసు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు ఊర్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో వెట్టి చాకిరీ, భావ వ్యక్తికరణపై అంక్షలు, తెలుగు భాషపై అణచివేత, నిరంకుశ ధోరణులు కొనసాగాయని తెలిపారు. తెలుగు భాషా సంస్కృతులను రక్షించేందుకు ఏర్పాటైన ఆంధ్ర మహాసభ నిజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిందన్నారు. 1946 నుంచి 1951 వరకు రైతులు, ప్రజలు నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమి ప్రజలకు పంచినట్టు తెలిపారు. మూడు వేల గ్రామాలు విముక్తి అయ్యాయని, నాలుగు వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏనాడు పాల్గొనని బీజేపీ చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. నిజాం, భూస్వాములు, జాగీద్దార్లు, జమీందార్లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం ప్రజలు వీరోచితంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలపై నిర్బంధాలను ప్రయోగిస్తుందని, రాజ్యాంగం లోని మౌలిక సూత్రాలను మార్చేందుకు కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు కట్ట బెట్టాలనే కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బాలయ్య, వెంకటయ్య, రామస్వామి. నరసింహ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హాస్టల్ వర్కర్ల జీతాల తగ్గింపుకు వ్యతిరేకంగా నిరసన : సిఐటియు




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 16(జనం సాక్షి) :**
తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్ వర్కర్లకు జీవో 64 తెచ్చి, ప్రస్తుతము రూ.14,700 వేతనమిస్తుండగా జీవో 64 తీసుకువచ్చి వేతనాలు 11,700కు తగ్గించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 5వ రోజు సమ్మెలో భాగంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు రాష్ట్ర నాయకులు కిళ్ళే గోపాల్ ,మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కమరలి తదితరులు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన హాస్టల్ వర్కర్లకు కనీస వేతన లు అమలు పరచాలని, వేతనాలు పెంచాలని పోరాటం చేయాల్సిన పరిస్థితిలో ,ఉన్న జీతాలు కాపాడుకోవడానికి పోరాటం చేయాల్సిన దురవస్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందని వాపోయారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయకులు వి. కురుమూర్తి,ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ కన్వీనర్ యాదమ్మ, అంజమ్మ లు మాట్లాడుతూ కార్మికుల వేతనాలకు వచ్చేసరికి ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఉన్న వేతనాల్లో కోత విధించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు . ఎమ్మెల్యేలు ఎంపీలు ఇష్టానుసారంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వారిపై ఎవరు నియంత్రణ లేదని విమర్శించారు. ఇందులో యూనియన్ జిల్లా నాయకులు సురేష్, జగదీష్, గణేష్, అనసూయ, లక్ష్మి, పద్మ ,అంజమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు. సమ్మెను నిరవధికంగా నల్లవెల్లి కురుమూర్తి సిఐటియు జిల్లా కార్యదర్శి కొనసాగిస్తారని వారు తెలిపారు.

# విద్యార్థులకు షీ టీంపై అవగాహన



**చిలప్ చేడ్,16సెప్టెంబర్ జనంసాక్షి :**
మండల పరిధిలోని ఫైజాబాద్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం పై ఎస్ఐ నర్సింలు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవా ణా, బాలల దుర్వినియోగం,బాల్య వివాహాలు,బాల కార్మికులు, పని వేధిం పుల, సైబర్ క్రైం సైబర్ వేధింపుల వంటివి జరిగితే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ చేయాలనీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్ఐ నర్సింలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ గంగామణి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగువార్‌లో పశు వైద్య శిబిరం

**న్యాల్ కల్, సెప్టెంబర్ 15, (జనం సాక్షి) :**
జహీరాబాద్ మహీంద్రా అండ్ మహీంద్రా వారి సౌజన్యంతో మండలంలోని మిర్జాపూర్ (బి) పశువైద్య కేంద్రం పరిధిలోని గంగ్వార్ గ్రామంలో సోమవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంతో పాటు సమీపలోని వివిధ గ్రామాలకు చెందిన పశు పోషకులు, పాడి రైతులు శిబిరానికి తరలివచ్చి పలు పాడి గేదెలు, మేకలు, గొర్రెలు, తదితర పశువులకు చికిత్స నిర్వ హించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ గణేష్, మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం ఇబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాలు కల్పించడం మా బాధ్యత

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** ప్రభుత్వ విద్యాసంస్థలులో మౌలిక సదుపాయాలు కల్పించడం మా బాధ్యత అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 18 లక్షల రూపాయల ముడా నిధులతో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించనున్న శౌచాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన.

అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విద్యా వ్యవస్థను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలులో కనీస సౌకర్యాలు కల్పించే ప్రయత్నం కూడా వారు చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవాలని, వాటిని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరం పయనీర్ కార్యక్రమం ద్వారా ఎప్సెట్ లో 200 మంది విద్యార్థులు శిక్షణ తీసుకొనగా, 114 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించి ఉచితంగా ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ లలో సీట్లు సాధించారని ఆయన గుర్తు చేశారు. నూతన బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించేందుకు వచ్చే బడ్జెట్ లో కేటాయింపులు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, శాంతన్న యాదవ్, అక్బర్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లాన్ టెన్నిస్‌లో ఏ ఎస్పీప్రతిభ

- అభినందించిన ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** లాన్ టెన్నిస్ టోర్నీలో ప్రతిభ చూపిన నారాయణపేట అడిషనల్ ఎస్పీ రియాజ్ హల్ హక్‌ను జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అభినందించారు. హైదరాబాదులో జరిగిన 22వ ఓపెన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్షిప్ నేషనల్ లెవెల్‌లో 55 ఏజ్ కేటగిరిలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, మల్టీ జోన్ -1 I జిపి చంద్రశేఖర్ రెడ్డిలు లాన్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో పోటీపడి ఫైనల్‌లో జూబ్లీ హిల్స్ టీమ్‌పై గెలుపొందారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా నుండి పాల్గొన్న అదనపు ఎస్పీని, జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధుల పట్ల కర్తవ్యం నిబద్ధతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణం అని అన్నారు. అదనపు ఎస్పీ సాధించిన విజయం యువ పోలీసులకు ఎంతో స్ఫూర్తిదా యకమని పేర్కొన్నారు. జాతీ య, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని మరిన్ని విజయాల సాధించాలని ఆకాంక్షించారు.

## బిఎస్పీ పార్టీ ఆఫీస్‌కి స్థలం కేటాయించాలి



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆఫీస్ కోసం స్థలం కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ అధ్యక్షతన, పార్టీ ప్రతినిధుల బృందం నిన్న జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం పార్టీ ఆఫీసులకు స్థలం కేటాయించాలని జీవో జారీచేసిందని గుర్తు చేశారు. బిఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జీ కొత్తపల్లి కుమార్, జిల్లా ఇంచార్జీలు కళ్యాణ్, బీసమోళ్ళ యోసేఫ్, రాష్ట్ర మాజీ ఈసీ మెంబర్లు పృధ్వీరాజ్, మిద్దె శివప్రసాద్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, బిఎస్పీ వనపర్తి జిల్లా ఇంచార్జీ మిద్దె మహేష్, నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, జిల్లా కార్యదర్శి పంజుగుల శంకర్, జిల్లా కోశాధికారి దాస్, వనపర్తి అసెంబ్లీ ఇంచార్జీ మండ్ల మైబు స్, అచ్చంపేట్ అసెంబ్లీ ఇంచార్జ్ కృపానందం, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ కుటుంబం ఎల్లవేళలా అన్ని విధాలా సహకరిస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల ఆడబిడ్డ వాసవి కన్యకా పరమేశ్వరి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు 55వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, డైరెక్టర్లు మహేష్, ఉజ్వల్‌ఉ, త్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది శివకుమార్, సాయి బాలాజీ సిండికేట్ నిర్వాహకులు హకీం రాజేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చంద్రశేఖర్, చందు, రాజయ్య, కిరణ్, బాదం రమేష్, శ్రీనివాసులు, ఆర్యవైశ్య రూరల్ అధ్యక్షులు గంధం ప్రసాద్, మాజీ ఎంపీపీ కోటయ్య, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు తో పాటు ఆర్యవైశ్యులు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రేజింతల్ లో.."వెలిగని వీధి దీపాలు"

- నెలకొన్న అంధకారం భయాందోళనలో స్థానిక జనం



**న్యాల్ కల్, సెప్టెంబర్ 16, (జనం సాక్షి) :** దాదాపు 950 కుటుంబాలు, 3500 జనాభా, 2,500 ఓటర్లు,10 వార్డులు, 150కి పైగా విద్యుత్ స్తంభాలున్న గ్రామంలో అంధకారం నెలకొనడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.
మండలంలోని రేజింతల్ గ్రామంలో దాదాపు 70-80 విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు వెలగక పోవడంతో గ్రామంలోని ఆయా కాలనీ వాసులు రాత్రి వేళల్లో భయాందోళనకు గురవుతున్నామని పలువురు స్థానికులు వాపోయారు.
జనసంచార ప్రదేశాలు, ప్రభుత్వ పాఠశాల, దేవాలయాల ఆవరణ ప్రదేశాలు, ప్రధాన కూడలీలు, తదితర ప్రదేశాల్లో అంధకారం నెలకొందని పేర్కొన్నారు.
స్థానిక గ్రామ పంచాయతీ అధికారులకు పలుమార్లు మొర పెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. మండల పంచాయత్ రాజ్ అధికారులు ఎంపీడీఓ, ఎంపీఓలు దృష్టి సారించి, గ్రామంలో అవసరమైన ప్రదేశాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.



## పుట్టిన ప్రతి బిడ్డకు పోషణ అవసరం : సిడిపిఓ

**మల్దకల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)**
మల్దకల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ భీ పదాయ్ భీ శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల పరిధిలోని పెద్దపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓఅక్స్య దీప్తి మాట్లా డుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పోషణతో పాటు చదువు అవసరంఅని తెలియ జేశారు. బాల్యారంభ దశ విద్యా అభివృద్ధి గురించి బిడ్డ ఎదగటానికి అన్నీ అవకాశాలు కల్పిస్తూ, నవచేతన, ఆధార్ శీలా గురించి వివరిస్తూ శారీరకంగా, సామాజిక భావోద్వేగ అభివృద్ధి మేధో వికాసాలు పెంపోదించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వాసంతి, సుధారాణి, తెల్లమ్మ, డిఇఓ మోసెస్ తదితరులు పాల్గొన్నారు.


## పెరేడ్ గ్రౌండ్లో పోలీసుల రిహార్సల్




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
సెప్టెంబర్ 17న జరుగునున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం సెర్మోనియల్ గార్డ్ రిహార్సల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ సెర్మోనియాల్ గార్డ్ రిహార్సల్స్ తనిఖీ చేసి బాగా చేయాలని ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ ఎస్సైలు శ్వేత, కృష్ణ చైతన్య, శిరీష, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**నారాయణపేట సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** పట్టణంలోని శ్రీ హంసవాహిని పాఠశాలలలో మంగళవారం పాలమూరు కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ శశి సహకారంతో పిల్లల్లో కంటి శుక్లము, పొర, కంటి లూటీ సమస్యలను గుర్తించి శాస్త్ర చికిత్సలు చేయనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రియంబర్స్ మెంట్, టిఫిఏ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు దారులకు నగదు రహిత చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది అంజి, దివ్య, దర్శన, పాఠశాలల ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు నమ్రత, అమల విజయ షమీనా, ఉషారాణి పాల్గొన్నారు.



## హిందీని నేర్చుకోవాలి : దీప్లా రాథోడ్



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**
జాతీయ భాష హిందీని నేర్చుకోవడంతో దేశంలో నలుమూలలకు మన వెళ్ళినప్పుడు ఈ భాష హిందీ ఎంతోఉపయోగపడుతుందని పిజిహెచ్ఎం. దీప్లా రాథోడ్ అన్నారు. మంగళవారం జెడ్పీ పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాషపై విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. హిందీ జాతీయ భాష ప్రతి ఒక్కరు హిందీ నేర్చుకోవడం వల్ల భారత దేశ జాతీయ సమైక్యతను పెంపొందించడంలో ఉపయోగపడుతుందని విద్యార్థులు అందరూ శ్రద్ధతో హిందీని నేర్చుకోవాలనిసూచించారు. కార్యక్రమంలో హిందీ పండిత్ మంజుల తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల పరిశీలన



**చిలప్ చేడ్,16సెప్టెంబర్ జనంసాక్షి:** మండలంలోని ఫైజాబాద్, అజ్జమర్రి గ్రామ పంచాయతీలను డిఎల్పివో సాయిబాబా ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ పంచాయతీలోని అన్ని రికార్డ్స్ తనిఖీ చేశారు. గ్రామలలో పారిశుధ్య పనుల పరిశీలన వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన అలాగే డ్రై డే ఫ్రైడే నిర్వహణపై పలు సూచనలు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు.

## కెజిబివిలో ఎఎన్ఎం పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**మాగనూర్ సెప్టెంబర్ 16(జనం సాక్షి) :**
మాగనూర్, కృష్ణ మండలాల్లోని కెజిబివి పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేసేందుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందు రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాకు చెందిన మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులై ఉండి ప్రభుత్వం గుర్తింపు పొందిన శిక్షణ సంస్థ ఎ ఎన్ ఎం ధృవీకరణ పత్రం ఉండాలని తెలిపారు. పూర్తి బయోడేటా, విద్యార్హత జిరాక్స్ కాపీలు,నివాస ధృవీకరణ పత్రాలతో దరఖాస్తులను 20 తేదీ వరకు జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం

**చిలప్ చేడ్,16సెప్టెంబర్ జనంసాక్షి :** మండల కేంద్రమైనటువంటి చిలప్ చేడ్ రైతువేదిక శీలాంపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల విద్యాధికారి విటల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు విలువైనవని, ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. అలాగే మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రశాంత్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ధనమూర్తి వివిధ పాఠశాలల గెజిటెడ్ హెడ్మాస్టర్లు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా తారా సింగ్,ఎస్.కృష్ణ, మోహన్, పద్మజ, శంకర్ సింగ్ రాథోడ్, శ్రీనివాస్, ఎస్.విష్ణు, విష్ణువర్ధన్, మధులత, మురళి, శ్రీకాంత్, సోబి,మహేష్ కుమార్, వెంకటకృష్ణ,బుచ్చి రాములు, శ్రీలత, అనిల్,స్వప్న, రామచంద్రారెడ్డి ఎంపికయ్యారు.



# రూ.15 కోట్లతో నీటి సమస్య పరిష్కారం

- ప్రజలకు త్రాగునీటి నీ అందించే లక్ష్యంగా తీర్చిదిద్దుతాం
- సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో నీటి ఉండకూడదు
- అధికారులతో సమీక్ష సమావేశం
- టీజీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**
సంగారెడ్డి నియోజకవర్గంలోని 4 మండలాలు రెండు మున్సిపాలిటీలో నీటి రూ. 15 కోట్లతో నీటి సమస్య పరిష్కరిస్తామని టీజీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి, సదాశివ పేట మున్సిపాలిటీల నీటి సమస్యపై సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాశివ పేట, సంగారెడ్డి మున్సిపాలిటీలలో మిషన్ భగీరథ నీరు ఎర్రగా వస్తున్నాయి. నీటి నాణ్యత లేదనే ఫిర్యాదులు ఉన్నాయనీ అధికారులకు జగ్గారెడ్డి వివరించారు. సంగారెడ్డి, సదాశివపేట రెండు మున్సిపాలిటీలలో కొత్త కాలనీలకు



అవసరమైన పైప్ లైన్లపై వివరాలు రెడీ చేయండని అధికారులకు సూచన, మంజీరా వాటర్ స్కీమ్‌లో భాగంగా సదాశివపేట మున్సిపాలిటీకి ఒక ఇంటెక్ వెల్, ఫిల్టర్ బెడ్ తో పాటు నాణ్యత గల పైప్ లైన్ లు ఏర్పాటు చేయాలన్నారు. సంగారెడ్డి మున్సి పాలిటి కి అదనంగా ఫిల్టర్ బెడ్, ఇంటెక్ వెల్ ఏర్పాటు, గతం లో సంగారెడ్డి మున్సిపాలిటీ లో నాలుగు వార్డులకు కలిపి ఒక ట్యాంక్ చొప్పున ఏర్పాటు చేశామని తెలిపిన జగ్గారెడ్డి, ఇప్పుడు కూడా పెరిగిన కాలనీలకు సరిపడా ట్యాంక్ ల ఏర్పాటు కు ప్రాజెక్ట్ లో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈనెల 30 వరకు మంజీరా సరఫరా కు సంబంధించి కన్సల్టెన్సీ ప్రతినిధులు పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ రెడీ చేయాల నీ సూచన నేను, నిర్మలా కలిసి ఈ ఎన్ సి నీ కలిసి ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్ మీట్ చేస్తామన్న జగ్గారెడ్డి కొత్త కాలనీలకు సరిపడా నీరు అందించేందుకు అవసరమైన ట్యాంక్ ల నిర్మాణం చేయండన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు మున్సిపల్ అధికారులు , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత డిజిటల్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి

**డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా పట్టణంలో కేంద్ర గ్రంథాలయంలో నూతన డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డిలతో కలిసి ప్రారంభించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మంగళవారం ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీకి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవతో సి ఎస్ ఆర్ నిధుల నుండి యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ప్రత్యేకంగా రూ.3 లక్షల,67 వేల రూపాయల, నిధులతో కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీని నెలకొల్పారు.ఈసందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగులు గ్రంథాలయానికి వచ్చి జిల్లా కేంద్ర గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలు, వివిధ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్ ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు.
ఉద్యోగార్థులు దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన మరిన్ని బుక్స్, జర్నల్స్ ను సమకూర్చడంతో పాటు డిజిటల్ లైబ్రరీలో అదనపు కంప్యూటర్లను ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్రస్తుతం డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులోకి వచ్చినందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ మరింత మంది పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని, ఈ డిజిటల్ లైబ్రరీ సమాచార సాంకేతికతలో ముందంజ వేయడానికి, గ్రామీణ, పట్టణ విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించడంలో ఒక కీలకమైన ముందడుగుని ఆయన ఆకాంక్షించారు.డీసీసీబీ ఛైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, శ్రీనివాస్ మూర్తి, గ్రంథాలయ అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డప్పూర్ లో పిడుగుపాటుతో పాడిగేదె మృతి

**ముగ్గురు రైతు కూలీలకు తప్పిన ప్రమాదం**

**న్యాల్ కల్, సెప్టెంబర్ 16, (జనం సాక్షి) :**
పిడుగు పడి ఓ పాడిగేదె మృతి చెందగా, మరో ముగ్గురు రైతు కూలీలకు పెను ప్రమాదం తప్పిన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, డప్పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. డప్పూర్ గ్రామంలోని కే.రవికి చెందిన గేదెను శ్రీకాంత్.. గ్రామ శివారులోని రాధాబాయి వ్యవసాయ క్షేత్రం ఆవరణలో పాడిగేదెను మేపుతుండగా.. మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షంతో పాటు పిడుగు పడటంతో ఘటనా స్థలంలోనే గేదె మృతి చెందింది. ప్రమాద స్థలి దూరంలో ఉన్న రైతు కూలీలు నర్సప్ప, మోదిన్ లకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న స్థానిక రైతు శివరాజ్ స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ సంజయ్, గ్రామ రెవెన్యూ అధి కారి అబ్దుల్ మాలిక్ లకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అధికారులు ప్రమాద స్థలి వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. బాధిత పాడి రైతుకు పరిహారం అందేనా చర్యలు చేపట్టనున్నట్టు అధికారులు తెలిపారు.



# ప్రజా పాలన వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పుర స్కరించుకొని నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 17 న ఉదయం 10 గంటలకు నిర్వహించే జాతీయ జండా ఆవి ష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడ లు యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించను న్నారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినో త్సవ వేడు కలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణలో ఎవరికి ఇచ్చిన బాధ్య తలను వారు సక్ర మంగా




చేయాలని ఈ సందర్భంగా ఆమె లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కలెక్టరేట్ ఏవో జయసుధ, ఆర్డీఓ రామచంద్రనాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూరాల డ్యామ్ క్రింద రేవుల పల్లి నుండి నందిమల్ల హై లెవెల్ రోడ్ బ్రిడ్జిని నిర్మించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** జూరాల డ్యాం కింద నూతనంగా రేవులపల్లి నుంచి నందిమల్ల వరకు నిర్మించ తలపెట్టిన హై లెవెల్ రోడ్డు బ్రిడ్జిని తక్షణమే ఆలస్యం చేయకుండా నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు డిమాండ్ చేశారు. జూరాల హైలెవెల్ రోడ్డు బ్రిడ్జిని రేవలపల్లి దగ్గరనే నిర్మించాలని సిపిఐ పార్టీ కూడా పెద్ద ఎత్తున ఒత్తిడి తేవాలని జూరాల డ్యామ్ సుట్టముట్టు ఉన్న గ్రామాల ప్రజలు మంగళవారం నాడు గద్వాల సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తమ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జూరాల రేవులపల్లి దగ్గర హై లెవెల్ రోడ్డు బ్రిడ్జిని నిర్మించేందుకు అధికారులపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రజలు కోరగా కచ్చితంగా ఒత్తిడి తెస్తామని ఆ గ్రామాల ప్రజలకు ఆంజనేయులు తెలియజేశారు. జూరాల ప్రాజెక్టు దగ్గర బ్రిడ్జిని నిర్మించకపోతే ఆ ప్రాజెక్టు ప్రాధాన్యతను తగ్గించడమేనని ఇది సరైన నిర్ణయం కాదని కచ్చితంగా ఆ యొక్క ప్రాజెక్టుకు ప్రాధాన్యత పేరగాలంటే గ్రామాలు అభివృద్ధి కావాలంటే హై లెవెల్ రోడ్డు బ్రిడ్జిని కచ్చితంగా నిర్మించాల్సిందేనని పేర్కొన్నారు. భవిష్యత్తులో దీనిపై అధికారులతో ప్రభుత్వంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రయత్నం కొనసాగిస్తామని తెలిపారు. ఈ యొక్క హై లెవెల్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి ఇతర హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ముడి పెట్టవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆశన్న, రంగన్న, ధరూర్ మండల కార్యదర్శి ఈశ్వర్, రేవులపల్లి, చింతరేవుల భీంపురం, నర్సన్ దొడ్డి తదితర గ్రామాల అఖిల పక్ష నాయకులు దండోరా వెంకటన్న,ఆంజనేయులు,పోస్టు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పటిష్ట భద్రత మధ్య ఈవీఎంలు

## స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**
ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల ఈవీఎం గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ సంతోష్ మంగళవారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**- మత్స్యశాఖను మరింత అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే**
**- నీలి విప్లవ పథకం కింద లబ్ధిదారులకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** తెలంగాణ ఇందిరా మహిళా శక్తి, మత్స్యశాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నీలి విప్లవ పథకం కింద సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా లబ్ధిదారులైన మహిళలకు చేపల విక్రయ వాహనాలను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అందజే శారు. ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరు లను చేయడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, ప్రజల మధ్యే ఉండి వారి అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న అని పేర్కొన్నారు. తెలంగాణలో చేపల ఉత్పత్తిని విస్తృతంగా పెంచి,



ఇతర రాష్ట్రాలకు మాత్రమే కాకుండా విదేశాలకు కూడా ఎగుమతి చేసే స్థాయికి మత్స్యశాఖను తీసుకువెళ్లడం మా లక్ష్యం అని అన్నారు. ఈ దిశగా మహిళల సాధికారతకు, మత్స్యకారుల అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్స్ ,లబ్ధిదారులు మహిళలు పాల్గొన్నారు.

## 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- జిల్లా ఉపాధి కల్పనా అధికారి ప్రియాంక**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**
వరల్డ్ స్కిల్ కాంపిటీషన్ లో పాల్గొనదలచిన నిరుద్యోగ అభ్యర్థులు ఈనెల 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జిల్లా,రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించబడతాయని,అర్హత కలిగిన అభ్యర్థులు దాదాపు 56 నైపుణ్య విభాగాలలో పోటీ చేయవచ్చునని తెలిపారు. కంప్యూటర్ ట్రేడ్ కి సంబంధించి 16 నుండి 21 సంవత్సరాల మధ్య ఉన్నవారు, ఆటో బాడీ రిపేర్,ఆటోమొబైల్ టెక్నాలజీ,బేకరీ,బ్యూటీ తెరఫీ,సిఎంసి, మిల్లింగ్ క్లౌడ్ కంప్యూటరింగ్, కంప్యూటర్ ఇన్ గ్రాఫిక్స్ డిజైన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఐ టి సాఫ్ట్ వేర్ సొల్యూషన్ ఫర్ బిజినెస్ మొదలైన నైపుణ్య విభాగాలలో పోటీ చేయదలచినవారు 16 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ వెబ్సైట్ https://www.skillindiadigital.gov.in లో ఈనెల 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారిని ప్రియాంక తెలిపారు.

## స్వస్త్ నారి శాసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**మల్దకల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 17 నుండి వచ్చేనెల 2 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వస్త్ నారి శాసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు మండల వైద్యాధికారిని స్వరూప రాణి అన్నారు. మండల కేంద్రంలోని ఆశ, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అన్ని వయసుల స్త్రీలకు,స్క్రీనింగ్ చేసి బిపి షుగర్ మూడు రకాల క్యాన్సర్లు ఓరల్ బ్రెస్ట్ సర్వేకల్ రక్తహీనత,యుక్త వయసు పిల్లలకు రుతుక్రమ పరిశుభ్రత పోషకాహారం గురించి టీబి ముక్త్ భారత్‌లో టీబీ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని వారికి కావలసిన పోషకాహారం కొరకు న్యూట్రిషన్ కిట్టు అందజేస్తున్నట్లు డాక్టర్ స్వరూప రాణి తెలిపారు. అసంక్రమిక వ్యాధుల గురించి హెచ్ టిఎన్ షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులను గుర్తించి ఉచితంగా చికిత్స చేయబడునుగర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ చెకప్స్ ప్రసవాలు ప్రసవానంతర పిఎన్ సి విజిట్స్ చిన్నపిల్లలకు కాలానుగుణంగా వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది. వచ్చే నెల ఒకటో తేదీన నేషనల్ బ్లడ్ డొనేషన్ డే పురస్కరించుకొని రక్తదాన శిబిరం కూడా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు,ఆరోగ్య పర్యవేక్షకులు ఎంఎల్ హెచ్‌పిలు పాల్గొన్నారు.

## కృష్ణ మండల సమీకృతి భవనాలు నిర్మించాలని మంత్రి శ్రీహరికి వినతి

**కృష్ణ, సెప్టెంబర్ 16(జనం సాక్షి):**
కృష్ణ మండలంలో ఎంపీడీఓ ఇతర ప్రభుత్వ మండల సమీకృత భవనాలను వెంటనే నిర్మించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడ యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పని ప్రారంభించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ, యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ పాటిల్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





# బ్యాంకు వివరాలు ఓటిపిలు ఎవరితో పంచుకోవద్దు

**- ఎస్సై అశోక్ బాబు**

**మాగ నూరు సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**
బ్యాంకు వివరాలు ఓటిపిలు ఎవరితో పంచుకోవద్దని ఎస్సై అశోక్ బాబు తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మేరకు మంగళవారం ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలకు సైబర్ నేరాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోసపూరిత లింకులపై తక్షణమే 1930 లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాగనూరు పోలీసులు అర్జున్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

**మిడ్జిల్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** మండలంలోని కొత్తూరు గ్రామంలో మంగళవారం చేయూత రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఎస్వీఎస్ హాస్పిటల్ వైద్య బృందం వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేయూత రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు, ఎస్వీఎస్ హాస్పిటల్ వారు మారుమూల గ్రామాల ప్రజల ఆరోగ్య రక్షణ కోసం చేస్తున్న కృషి ని అభినందించారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం చేత గ్రామంలో దాదాపు 350 మందికి బిపి, షుగర్, రక్త పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శశాంక్, అరుణ్ కుమార్, సాయి కిరణ్, అనన్య, వసుధ, సాయి ప్రసన్న, శిరీష, దీపిక, హితాక్షి, దివ్య, గ్రామ పెద్దలు సత్యనారాయణ గుప్తా, రాములు, కృష్ణయ్య, వెంకటయ్య, అభిలాష్ రెడ్డి మల్లేష్, మహేష్, బాలిరెడ్డి, బాలరాజ్ ,విష్ణు, సత్యనారాయణ, నరేష్, రమేష్, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆచారి పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల యందు అవగాహన సదస్సు

**మానవపాడు, సెప్టెంబరు 16 (జనం సాక్షి)**
మానవపాడు మండల కేంద్రంలోని.. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ హేమా మానస, డాక్టర్ హేమలత గార్ల సమక్షంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల యందు సెప్టెంబర్ 17 వ తారీకు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు జరగబోయే స్వస్త్ నారి శాసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు వందమంది మహిళలను అవగాహన కోసం ప్రజలను ఒక చోట చేర్చడం అట్టి వారికి స్క్రీనింగ్ అన్ని రకాల రుగ్మత తలపై స్క్రీనింగ్ నిర్వహించాలని వైద్య అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెలెన్, అక్కమ్మ, చంద్రన్న, యాకుబ్ భాష,సంధ్య, విణశ్రీ, ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల భవిష్యత్తే ప్రధానం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** రాజకీయాల కంటే విద్యార్థుల భవిష్యత్తే తనకు ప్రధానం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ ఫస్ట్ - వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శతశాతం కార్యక్రమానికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులతో మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాలుగు ఐదు సంవత్సరాలు మీ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. మీ సొంత పనుల్లో పడి పిల్లలను పట్టించుకోకపోతే పిల్లలు తప్పు దారి పట్టే అవకాశం ఉంటుందని ఆయన తల్లిదండ్రులను హెచ్చరించారు. మన పిల్లలు మన మహబూబ్ నగర్ లోనే చదువుకోవాలనే ఉద్దేశం తో గత 20 నెలలోనే మన మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ లో కొత్తగా ఇంజనీరింగ్, లా కళాశాల తెచ్చామని, అంతే కాకుండా ఐఐఐటి కళాశాలను సైతం మహబూబ్ నగర్ కు తీసుకురావడంలో సఫలీకృతం కావడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఫార్మసీ, అగ్రికల్చర్, ఎంబిఎ లాంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలను మన పిల్లల భవిష్యత్తు కోసం తెస్తామన్నారు. మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు వందమందికి తక్కువ కాకుండా ఐఐఐటి కళాశాలలో ప్రవేశాలు పొందాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పని చేయాలని సూచించారు. హైదరాబాద్ పిల్లల కన్నా, మన మహబూబ్ నగర్ పిల్లలు దేనిలోను తీసిపోరన్నారు. మహబూబ్ నగర్ బిడ్డ అనన్య రెడ్డి సివిల్ సర్వీసెస్‌లో దేశంలోనే మూడవ ర్యాంకును సాధించిందని ఆయన గుర్తు చేశారు. మీ పిల్లలు కూడా అలా ంటి లక్ష్యాలను చేరుకుంటే చూడాలని తనకు ఉందన్నారు. అనంతరం వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ లోని 119 నియోజకవర్గాల్లో కాని, దేశంలోని ఏ నియోజకవర్గంలో గాని ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన నాయకుడు కనిపించలేదని చెప్పారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ తన కుటుంబ సభ్యులు అన్నట్లుగా వారి బాగోగులు చూసే ఇలాంటి ఎమ్మెల్యే మన మహబూబ్ నగర్ కు లభించడం అదృష్టం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిఎంఓ బాలు యాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, రామకృష్ణ మఠం నిర్వాహకులు రాజమల్లేష్, వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రంథాలయంలో ఉచిత వైఫైతో పాటు పుస్తకాలను అందుబాటులో ఉంచండి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు పాఠకుల వినతి**



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):**
పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో వైఫై సౌకర్యంతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచాలని పాఠకులు మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలుసుకొని వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా గ్రంథాలయంలో సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ ను పాఠకులు కలిసి గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచడంతోపాటు ప్రస్తుతం ఉన్న వైఫై సౌకర్యం ఇంకా విస్తృతపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనికి స్పందించిన సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న వైఫై సౌకర్యాన్ని ఇంకా మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు అందరికీ వైఫై ఉపయోగపడేలా చూస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రంథాలయంలో ఏ ఏ రకమైన పుస్తకాలు అవసరమో రాసిస్తే వాటిని తెప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ముఖ్యంగా పక్ష నెలవారీగా వచ్చే మ్యాగ్జిన్లలో ఏవేవో అవసరమో వెంటనే రాసి ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గ్రంథాలయంలో నూతనంగా ఫర్నిచర్ ను తెప్పించడం జరుగుతుందని ఇంకా పాఠకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. యూబీఐ సహకారంతో డిజిటల్ లైబ్రరీని కూడా ప్రారంభిస్తున్నామని వాటిని ఉపయోగించుకోవాలని ప్రస్తుతం ఏడు కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయని ఇంకా దాతల సహకారంతో వీటిని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. మీకు ఎలాంటి సౌకర్యాలు కావాలి ఏ ఏ రకమైన పుస్తకాలు కావాలో రాతపూర్వకంగా ఇస్తే వాటిని తెప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# హన్వాడలో పర్యటించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :**
హన్వాడ మండలంలోని కోతులాబాద్ గ్రామం పి.హెచ్.సి.ని, రామన్న పల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలించారు. పి.హెచ్.సి.లో ఓ.పి.నమోదు. ఎటువంటి కేసులు వస్తున్నాయి. మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల మందుల గది, ల్యాబ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం రామన్న పల్లి లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రగతి పై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సమీక్షించారు. కలెక్టర్ వెంట బి.సి.అభివృద్ధి అధికారిణి ఇందిర, మండల, గ్రామ అధికారులు తదితరులు ఉన్నారు.



# గురుకులాల్లో నూతన వసతుల కోసం ప్రభుత్వం కృషి

## గురుకుల విద్యార్థినిలతో కలిసి ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే సహపంతి భోజనం

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉయ్యాలవాడ మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో ఎస్బిఐ బ్యాంక్ సౌజన్యంతో 6.70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మూత్రశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో స్టోర్ రూమ్‌ను ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే కలిసి పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న రోజువారి మెను చార్టును కూడా వారు పరిశీలించి,ఆహార నాణ్యతపై వివరాలు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వివరించారు. బీసీ వెల్ఫేర్ బాలుర, బాలికల గురుకుల పాఠశాలల విద్యార్థినిలతో కలిసి ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే సహపంతి భోజనం చేస్తూ వారితో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తోందని,విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నదని, అందుకు అనుగుణంగానే మెస్ చార్జీలను 40శాతం పెంచామని గ్రూపులలో చదివే విద్యార్థులకు మెరుగైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీ మల్లు రవి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గురుకులాల్లో వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని ఎంపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంచి వాతావరణంలో చదువుకునే అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని రాణించాలని, ప్రతిభతో జిల్లాకు గౌరవం తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చదువుపైనే పూర్తి ధ్యాస ఉంచాలని ఎంపీ విద్యార్థులకు సూచించారు.




ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని తెలిపారు. విద్యాభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ దృష్టితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అని అన్నారు. స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గురుకుల పాఠశాలల్లో నిర్మాణాలు, మరమ్మతుల కోసం ఎంపీ మల్లు రవి కృషి చేస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించేలా తమ చదువులను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఎంపీ మల్లు రవి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు తన నిధులే కాకుండా సిఎస్ఆర్ నిధులను సమకూర్చి గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు



కావలసిన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎంపీ మల్లు రవి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు మావిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఎల్ డి ఎం చంద్రశేఖర్, యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి, బ్యాంక్ అధికారులు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు సిఎంఆర్ చెక్కుల పంపిణీ



**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ లబ్ధిదారులకు 18వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేయనున్నారు. నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బైకు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిడ్జిల్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో ఆగి ఉన్న ట్రాలీ ఆటోను బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే మం డలం లోని చిలువేరు గ్రామానికి చెందిన జక్కా రాములు (30) తన సొంత పని మీద బైకుపై జడ్చర్లకు వెళుతుండగా మార్గ మధ్యలో కొత్తపల్లి గ్రామ బస్టాండు సమీపంలో జాతీయ రహదారి 167 పై రోడ్డు పక్కకు ఆపుకొని ఉన్న ట్రాలీ ఆటోను ఢీ కొట్టి అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం భార్య గర్భవతిగా ఉన్నదని గ్రామస్తులు స్థానికుల సమాచారం.



## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల వెల్దండ మండలం లోని చేర్కూర్ గ్రామనికి చెందిన పురుగుల స్వాతి అనారోగ్యానికి గురికావడం జరిగింది. వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంగళవారం గోళి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 19,500/- రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ కా ర్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్,నాగులు నాయక్,మాజీ ఎంపిటిసి భీమయ్య,జ్యోతి నిరంజన్,మాజీ ఉపసర్పంచ్లు జంగిలి నిరంజన్,నరసింహ,బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, కానుగుల జోగయ్య,అలిలుదిన్,జంగ్లీ ఆనంద్, ఈడుదులపల్లి శ్రీనివాస్,జోగు రవి,ఎంఎస్ గౌడ్ ,భీమయ్య గౌడ్,రమేష్, రాజు,వెంకట్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**మహమ్మదాబాద్ /గండీడ్, సెప్టెంబర్16 (జనంసాక్షి) :** గండీడ్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా ఉపాధ్యా యులను తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. గండీడ్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటగా జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల విద్యాధికారి, వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలు ఎంతోమంది ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని వారి వారి అనుభవాలను పాలుపంచుకున్నారు. ఉపాధ్యాయుల గొప్పతనాన్ని కీర్తిస్తూ ఎంతోమంది ప్రసంగించారు. చి వరిగా సన్మాన గ్రహీతలను పూలదండ శాలువా మెమొంటోస్ లతో సన్మానించుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రుద్రారం జనార్దన్,జిహెచ్ఎంలు తిరుపతమ్మ,విజయలక్ష్మి, రవిబాబు,టీజీ యూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హిరాలాల్,సిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేఎం చంద్రకాంత్, టి.ఎస్.యు. టి.ఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బోరు కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ

### - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల జోగయ్య

**వెల్దండ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని కొట్ర గ్రామానికి చెందిన భోగరాజు నారమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకా రుడు కానుగుల జోగయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పూలమాలతో నివాళులు అర్పించారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సోమయ్య, బొజ్జయ్య పాల్గొన్నారు.

## అచ్చంపేట మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఆకుతోట లక్ష్మీనారాయణ



**అచ్చంపేట సెప్టెంబర్ 16 జనం సాక్షి :** అచ్చంపేట మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఆకుతోట లక్ష్మీనారాయణ ను పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపంలో మంగళవారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన ఆర్యవైశ్యులలో సంఘం తరపున సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటులో తమ వంతు కృషి చేస్తానని అన్నారు. మళ్లీ నన్ను నమ్మి నాకు అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన ఆర్యవైశ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

**తూప్రాన్, సెప్టెంబర్,16.( జనం సాక్షి):** తూప్రాన్ మున్సిపల్ పరిధి 8వ వార్డు రావెల్లికి చెందిన బొల్లెబోయిన అనిల్(30) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న అనిల్ కు ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోవడంతో సోమవారం రాత్రి అప్పుల విషయంలో భార్యతో గొడవపడిన అనిల్ ఇంట్లోంచి బయటికి వెళ్లి శివారులోని వెంచర్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లోని మార్చురీకి తరలించారు. ఎస్సై శివానంద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్డుకు భూమి పూజ

### - మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**
మండలంలోని కామారం తో పాటు గిరిజన తండా లో మంగళవారం ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కామారం గ్రామంలో రూ. 15 లక్షల నిధులతో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.



అనంతరం తండాలో ప్రజలతో ముఖాముఖి సమస్యలు తెలుసుకున్నారు. భారీ వర్షాలతో నష్ట పోయిన పంట పొలాలకు నష్ట పరిహారం ఇప్పిస్తానని, అలాగే మీర్జాపల్లి నుండీ కామారం తండా కు రోడ్డును త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామంలోని సమస్యలు తీరుస్తాం అనితెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మనోజ్ మాజీ సర్పంచులు రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాష దినోత్సవ వేడుకలు

**చేర్యాల సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :**
హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకొని ఆకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మీరాబాయి, శ్రీకృష్ణుడు, బలరాముడు, యశోద, రాధా, కబీర్ దాస్ వివిధ వేషధారణలో పాల్గొని పలువురుని ఆకర్షింపచేశారు. హిందీ సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ మొహమ్మద్ సాజిద్ పాషా, మంతపూరి గణేష్ విద్యార్థులకు హిందీ భాషా ప్రాముఖ్యతను తెలియజేశారు.




# అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం

## సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**చేర్యాల సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బిజెపి నాయకులు వారసులం అని చెప్పుకోవడం సిగ్గుచేటని, తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని వాటిని పేదలకు పంచే దమ్ముందా అని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సవాల్ విసిరారు. మంగళవారం చేర్యాల నుండి బైరాన్ పల్లి అమరవీరుల స్థూపం వరకు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం జరిగిన సంస్మరణ సభకు సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జాన్ వెస్లీ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం పాలనకు వ్యతిరేకంగా రజాకార్లు, భూస్వాములు, దేశముకులకు వ్యతిరేకంగా ప్రజలకు అండగా ప్రాణాలను త్యాగం చేసి కమ్యూనిస్టులు పోరాడారని, వెట్టి చాకిరిని మట్టుపెట్టి ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించారని, అన్ని వర్గాల ప్రజలను ఐక్య చేసి కుల మతాలకు అతీతంగా నడిపిన గొప్ప వర్గ




పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. బైరాన్ పల్లి చరిత్ర విరోచితమైన పోరాటాల చరిత్రని ఒకేరోజు 96 మందిని బురుజు వద్ద,కూటిగల్ గ్రామంలో 22 మందిని ఒకే రోజు రజాకార్లు గ్రామాల మీద దాడి చేసి కాల్చి చంపారని ఉచకోత కోశారని అయినా ప్రాణాలకు విరవకుండా ప్రజలకు అండగా నిలబడి ఎర్రజెండా పట్టుకుని పోరాటం చేశారని అన్నారు. అర్హులైన పోరాటయోధులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరుల ఆశయాల సాధనలో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



ఉడుత రవీందర్, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అత్తిని శారద, జాలిగపూ శిరీష, అమ్ముల బాల నరసయ్య, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, బైరాన్ పల్లి గ్రామ నాయకులు భూషణపోయిన రాజు, సంపత్, కుమారస్వామి పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాత..





**భూత్పూర్ సెప్టెంబర్16(జనంసాక్షి):** యూరియా కోసం రైతన్నలు రోడ్డు ఎక్కుతున్న సంఘటనలు రోజుకో మండలంలో ఎక్కడో ఒకచోట చోటు చేసుకుంటూనే ఉన్నా సరిపడా యూరియా సరఫరా చేయడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు విఫలమ య్యారు. తాజాగా మంగళవారం భూత్పూర్ కేంద్రం లో ఉదయం నుంచి యూరియా కోసం క్యూ లైన్ లో నిలుచున్న రైతులు సరిపడా యూరియా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రస్తుతం పంటలకు ప్రత్యేక అవసరమైన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వహిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

**టోకెన్లు ఇచ్చి పంపించిన అధికారులు..**

మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న యూరియా బస్తాల కంటే రెట్టింపు మంది రైతులు యూరియా కోసం వచ్చి క్యూ లైన్ లో నిల్చున్నారు. దీంతో ఇక్కడున్న యూరియా ఎవరికి సరిపోదని గ్రహించిన అధికారులు మళ్లీ రేపు కూడా యూరియా లోడ్ వస్తుందని, ఇప్పుడున్న యూరియా తో పాటు రేపు వచ్చే యూరియాకు కూడా కలిపి టోకెన్లు ఇస్తామని రైతులను సర్ది చెప్పి టోకెన్లు ఇచ్చి పంపించి వేశారు.

# గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా చైర్మన్ రాజేందర్



**వెల్దండ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని గ్రంధాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ రాజేందర్ మంగళవారం తనిఖీ చేశారు. గ్రంథాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. దీన్ని గమనించిన చైర్మన్ రాజేందర్ సీఎం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో కొత్త భవన ఏర్పాటుకు సహకారం చేస్తానని చెప్పడం జరిగింది. జిల్లాలో మొత్తం 17 గ్రంథాలయాలు ఉండగా ఇద్దరు మాత్రమే ఉన్నారు. ఔట్ సోర్సింగ్ ద్వారా కానీ రిక్రూట్మెంట్ ద్వారా కానీ మిగతా వారిని కూడా నియమిస్తే బాగుంటుందని అన్నారు. రిక్రూట్మెంట్ కూడా గత 15 సంవత్సరాల కింద జరిగింది మళ్లీ ఎప్పుడు జరగలేదని రాజేందర్ తెలిపారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో నూతనంగా భాను ఏర్పాటు చేయ డానికి సహకారం చేస్తానని చైర్మన్ రాజేందర్ తెల పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా సెక్రెటరీ శ్యాంసుందర్, మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల పుల్లయ్య, పురుషోత్తం చారి, ఎండి రషీద్, మట్ట భరత్ గౌడ్, ఆంజనేయులు, రాహుల్ నాయక్ తదితరులు ఉన్నారు.



### మహేంద్ర షో రూమ్ నిర్లక్ష్యంపైన

# 6వ రోజుకి చేరిన బాధితుడి నిరసన



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**

మహేంద్ర సూపర్ మాక్స్ గూడ్స్ వెహికల్‌లో లోపాలు ఉన్నాయని దాన్ని సరి చేయాలని గత 6 రోజులుగా గద్వాలలో మహేంద్ర షోరూం ముందు నిరసన తెలిపిన కూడా పట్టించుకొని మహేంద్రా యాజమాన్యం అని బాధితుడు హెూలీయ దాసరి బీచుపల్లి అన్నారు. తమది ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి చౌరస్తా అని, తాము జాతర్లలో బొమ్మలను,గాజులను, తదితరులు అమ్ముకొని జీవనం చేస్తుంటామని, అందుకు సంబంధించి మహేంద్ర గూడ్స్ వెహికల్ ను కొన్నామని, వాహనంలో లోపాలు ఉన్నాయని, మహేంద్ర గూడ్స్ వాహనం 3 నెలల క్రితము సర్వీస్ పేరుతో తమ వద్ద ఉంచుకొని ఇవ్వకుండా సర్వీస్ సెంటర్‌లో పెట్టుకున్న మహేంద్ర యాజమాన్యం, వాహనం తీసుకున్న రోజు నుండి వాహనంలో సమస్య ఉందని దాదాపు 10 సార్లు గద్వాల మహేంద్ర షో రూమ్‌కి తిరిగిన కూడా పట్టించుకోకుండా, చివరికి వాహనం కింద పడి నా కుడి చేయి వేళ్ళు తెగిపోయావని,నా మోచెయ్యి విరిగి పోయి నా స్వంత పనులు చేసుకోలేక పోయే పరిస్థితి వచ్చిందనీ,మీ మహేంద్ర సర్వీస్ వాళ్ళు కరెక్ట్ గా స్పందించి ఉంటే ఈరోజు నా పరిస్థితి రోడ్డున పడేది కాదనీ,ఇప్పటికైనా మీ మహేంద్ర వాళ్ళు నన్ను ఏమాత్రం పట్టించుకోకుండా, నాపై నిర్లక్ష్యం వహిస్తే, మీ కస్టమర్ కి మిరెచ్చే భద్రత ఇదేనా,మహీంద్రా బండ్లు కొనకండి,బజారున పడకండి,లోపాలు ఉన్న మహీంద్రా వాహనం కొనవద్దు, ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దు అని బాధితుడు హెూలియా దాసరి బీచుపల్లి తోపాటు అతని తండ్రి పెద్ద



లక్ష్మన్న, తల్లి లక్ష్మమ్మ, చిన్నమ్మ భాగ్యలక్ష్మి, తమ్ముడు రవి, అతని భార్య మాలని, బాధితుడు భార్య మంజుల తో పాటు తన ఇద్దరు పిల్లలు తన తమ్ముని ఇద్దరు పిల్లలు కూడా నిరసనలో రోజు పాల్గొంటున్నారని మాకు హెూలీయ దాసుల సంఘం వివిధ గ్రామా ల నుంచి మద్దతు తెలుపుతున్నారని, ఇప్పటికైనా దళితుడైన నాకు ఆయా దళిత సంఘాలు మద్దతు తెలిపి నాకు న్యాయం చేసేటట్లు చూడాలని బాధితుడు బీచుపల్లి అన్నాడు.

# చదువుకునే ప్రతి విద్యార్థికీ సహాయం అందిస్తాం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 16(జనం సాక్షి):**

చదువు కోవాలి అని కోరిక ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి సహాయసహకారలు అందిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నగరంలోని జిల్లా కలెక్టర్ బంగ్లా చౌరస్తా వద్ద గల ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం ప్రాంగణంలో ఎమ్మెల్యే ఎస్డీఎఫ్ నిధులు 17 లక్షల రూపాయలతో నిర్మించిన స్టడీ హాల్ మరియు డైనింగ్ హాల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలని మా నాయకులు, అధికారులు కలిసి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాలలో మహబూబ్ నగర్‌లోని ప్రతి వసతి గృహంలో స్టడీ హాల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. డిఇఓతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను తెలుసుకొని ఉపాధ్యాయులను భర్తీ చేస్తామన్నారు. ప్రతి హాస్టల్‌లో తప్పక విద్యార్థులకు వ్యాసరచన, ఉపాన్యాస క్విజ్, సాంస్కృతిక పోటీలు నిర్వ హించాలని సూచించారు. ప్రతి హాస్టల్‌లో విద్యార్థుల కోసం డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మన మహబూబ్ నగర్ విద్యార్థుల కోసమే ముఖ్యమంత్రి తో కొట్లాడి ఐఐఐటి కళాశాల తెచ్చామని, అందులో చేరడమే మీ లక్ష్యంగా చేసుకోవాలని, సమయాన్ని వృధా చేయకుండా, సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మూడు నాలుగు సంవత్సరాలు కష్టపడితే మంచి వృత్తి లో మీరు స్థరపడతారని ఆయన చెప్పారు. మీరు మన మహబూబ్ నగర్‌లోనే ఉన్నత చదువులు చదువుకోవడం కోసం, అన్ని రకాల విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, బుద్దారం సుధాకర్ రెడ్డి, నాయకులు ప్రశాంత్, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర, డిఇఇ విష్ణు, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.



## బైకు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిడ్జిల్ సెప్టెంబర్ 16 (జనం సాక్షి)**



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో బొలెరో ట్రాలీ వాహనాన్ని బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిలువేరు గ్రామానికి చెందిన జక్కా అనిల్ (30) తన సొంత పని మీద బైకుపై జడ్చర్లకు వెళుతుండగా మార్గ మధ్యలో కొత్తపల్లి గ్రామ బస్టాండు సమీపంలో జాతీయ రహదారి 167 పై తన ముందు వెళ్తున్న TS 06 UB 1762 బొలెరోను ఢీకొట్టడంతో కాలుకు, తలకు తీవ్రగాయాలు అయ్యాయి. వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అతని బావ బెల్లె మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## అటవీ భూమి సాగు .. కేసు నమోదు

**పాపన్నపేట, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొడపాక రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమం గా అటవీ భూమిని సాగుచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమిని తమ ఆధీ నంలోకి తీసుకున్నట్లు మెదక్ డిప్యూటీ రేంజ్ అధికారి ఖుత్బుద్దీన్ మంగళవారం తెలిపారు. అన్నారం గ్రామానికి చెందిన కుర్తివాడ రాజు అటవీ పరిధి లోని భూమిని సాగు చేస్తున్నట్లు తెలుసుకుని అక్కడికి వెళ్లి గుడిసెను తొలగించి భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అటవీ భూమిలో సాగు చేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్,బీట్ అధికారి కిష్టయ్య ఉన్నారు.




# అట్టహాసంగా కే.ఎస్.ఆర్. జన్మదిన వేడుకలు





### - ప్రత్యేక పూజలు,సేవా కార్యక్రమాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

నారాయణపేటలో మంగళవారం మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి సందర్భంగా శివకుమార్ రెడ్డి ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డితో కలిసి నారా యణ పేటలోని లింగయ్య దేవాలయంలో అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం, సాయి విజయ కాలనీలోని షిరిడి సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలో అశోక్ నగర్ లో లయన్స్ క్లబ్ భవనం దగ్గర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించరు. అభినం దన గార్డెన్ దగ్గర నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద ఎకరానికి 20 లక్షల రూపాయల నష్ట పరిహారం ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.జన్మదిన వేడుకల సందర్భంగా శివకుమార్ రెడ్డి కి గజమాలతో సనామనించారు. పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర,జిల్లా,ప్రజా ప్రతినిధులు ,పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

